




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 55 | సోమవారం 24-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## టన్నెల్ నిండా బురద

**సొరంగం లోపల చిక్కుకున్న వారి పరిస్థితిపై తీవ్ర ఆందోళన**

**టీబీఎం నుంచి 400 మీటర్ల వరకు కూరుకుపోయిన మట్టి, ఐరన్ షీట్లు**

**నిమిషానికి 3500 లీటర్ల దాకా సొరంగంలోకి వస్తున్న ఊటనీరు**

**సవాల్‌గా మారిన నీటి తొలగింపు**

**3 రోజులపాటు సహాయక చర్యలు కొనసాగితేనే పరిస్థితి కొలిక్కి!**

**ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, హైడ్రా ఆధ్వర్యంలో సహాయక చర్యలు**

**2.5 మీటర్ల ఎత్తున పేరుకున్న బురద**

**సహాయక చర్యలపై సీఎం ఆరా**

**సీఎం రేవంత్‌కు రాహుల్ ఫోన్**

**కార్మికులను రక్షించేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోవద్దని సూచన**



**మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూలుఫిబ్రవరి 23:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు చిక్కుకోవడంతో.. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలు, హైడ్రా, ఇండియన్ ఆర్మీ, స్పెషల్ బెటాలియన్ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 10.30 గంటల నుంచి సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. ఆదివారం సాయంత్రం వరకు మూడు బృందాలు లోపలికి వెళ్లాయి. అయితే సొరంగంలో దాదాపు 2.5 మీటర్ల నుంచి 3 మీటర్ల ఎత్తున బురద పేరుకుపోవడం, నిమిషానికి 3500 లీటర్ల వరకు ఊటనీరు వస్తుండటం, ప్రమాదం జరిగిన తర్వాత పేరుకుపోయిన నీరు నిల్వ ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దాదాపు 13 కిలోమీటర్ల వరకు విద్యుత్తు సరఫరాను, వైఫైని పునరుద్ధరించగా.. అక్కడి వరకు ఆక్సిజన్ సరఫరా నిర్విరామంగా కొనసాగుతోంది. టన్నెల్ లోపల ఇరుకుగా ఉండటం, దిగువన బురద కారణంగా అడుగు తీసి అడుగు వేయలేని స్థితి ఉండటంతో.. సహాయక చర్యలకు ఎక్కువ బృందాలను తీసుకెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) నుంచి దాదాపు 400 మీటర్ల వరకు మట్టి కూరుకుపోయిందని సహాయక చర్యల్లో పాల్గొని తిరిగివచ్చిన వారు చెబుతున్నారు. దీంతో లోపల చిక్కుకున్నవారి పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని భావిస్తున్నారు. పెద్ద ఎత్తున బురద పేరుకుపోవడం, వారు ఉన్న వైపునకు గాలి సరఫరా లేకపోవడం, ప్రమాదం జరిగి దాదాపు రెండు రోజులు అవుతుండటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. లోపలికి వెళ్లివచ్చిన వారు కూడా.. సహాయక చర్యలు పూర్తయి, టన్నెల్‌లో చిక్కుకున్నవారి వద్దకు వెళ్లాలంటే కనీసం మూడు రోజుల సమయం పడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం మూడో బృందంలో మధ్యాహ్నం ఒంటి గంటకు టన్నెల్ లోపలికి వెళ్లి సాయంత్రం 6.40 గంటలకు బయటకు వచ్చారు. అక్కడ నెలకొన్న పరిస్థితి ప్రకారం ఎన్ని రోజులు పడుతుందో స్పష్టంగా చెప్పలేమన్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని, చిక్కుకున్న వారిని కాపాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**నిర్విరామంగా డీ వాటరింగ్ ప్రక్రియ..**

సహాయక చర్యలకు ప్రధానంగా బురద, నీరు అడ్డంకిగా ఉండడంతో డీ వాటరింగ్ చేయడం సవాల్‌గా మారింది. లోపలికి వెళ్లివచ్చిన రెస్క్యూ బృందాల్లోని సభ్యులు కూడా ఇదే విషయం చెబుతున్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు నిల్వ ఉన్న బురద నీటిని తరలించడం కష్టంగా మారిందని అంటున్నారు. ఇప్పటికే డీ వాటరింగ్ కోసం అక్కడ 150 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్ ఉండగా, మరో 100 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్‌ను బిగించారు. నిమిషానికి దాదాపు 4500 లీటర్ల నీటిని బయటకు తోడుతున్నారు. పేరుకుపోయిన మట్టి.. లూజ్ బురదగా మారితే దానిని కూడా డీ వాటరింగ్‌లో భాగంగానే బయటకు తరలించే ప్రయత్నం చేస్తే సహాయక చర్యల్లో వేగం పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అయితే టన్నెల్ ఇరుకైనది కావడం కూడా సమస్యగా మారింది. టన్నెల్ దాదాపు 9 మీటర్ల వ్యాసంతో ఉంటుంది. ఇందులో ఎయిర్ పంపింగ్ కోసం పైపు లాంటి వ్యవస్థ ఉంటుంది. కిందివైపు.. పైపులు, విద్యుత్తు సరఫరా లైన్లు, మట్టి తరలించడానికి కన్వేయర్లు ఉంటాయి. ఈ ఇరుకు సొరంగంలోకి ఎక్కువ మంది వెళ్లి పనిచేయడానికి లేదా ఎక్స్‌కవేటర్లు, పెద్ద మెషినరీ వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనడానికి అవకాశం లేదు. కేవలం 50 నుంచి 60 మంది మాత్రమే వెళ్లి పనిచేయడానికి వీలుంటుంది. సొరంగం లోపల బురద పేరుకుపోవడంతో.. సహాయక బృందాలు అందులోకి దిగి నడవడం కోసం తడకలను, లూజ్ బురద ఎక్కువగా ఉంటే అందులో నుంచి వెళ్లేందుకు థర్మకోల్ తెప్పలను, ఊటనీరు ఎక్కువగా వస్తే రక్షణ కోసం ట్యూబ్‌లను సహాయక బృందాలు లోపలికి తీసుకెళ్లాయి. మట్టికి అడ్డుగా ఐరన్ షీట్లు, రాడ్లు పడడంతో.. వాటిని కట్ చేయడానికి కట్టర్లు, గ్యాస్ సిలిండర్లు, విద్యుత్తు సరఫరా నిలిచిపోతే ఇబ్బంది కాకుండా డీజిల్ జనరేటర్లను తీసుకెళ్లారు.

**మంత్రులు, అధికారుల సమీక్షలు..**

సహాయక చర్యలను పరిశీలించడానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం 10.30గంటలకు జేపీ గెస్ట్‌హౌసకు వచ్చారు. అక్కడే అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. మంత్రి జూపల్లి దాదాపు ఐదు గంటలపాటు టన్నెల్‌లోనే ఉండి సహాయక చర్యలను పరిశీలించారు. మరోవైపు సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సంబంధిత విభాగాలతో ఆరా తీశారు. కార్మికులను రక్షించేందుకు అన్నివిధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులకు సూచించారు. కాగా, సహాయక బృందాలకు సహకారం అందించేందుకు సికింద్రాబాద్ బైసన్ డివిజన్ ఇంజనీర్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్) బృందాలు కూడా ఆదివారం రంగంలోకి దిగాయి.

**సహాయక చర్యల్లో వందల మంది..**

సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యల్లో భాగంగా భారత సైన్యం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతోపాటు రెండు ఆర్మీ హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి 120 మంది సహాయక చర్యల్లో పాల్గొంటుండగా, ఎస్డీఆర్ఎఫ్ నుంచి 70 మంది, సింగరేణి రెస్క్యూ టీం నుంచి 35 మంది, హైడ్రా నుంచి 15 మంది పాల్గొంటున్నారు. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సీఎస్ అరవింద్‌కుమార్, ఐఏఎస్ శ్రీధర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, నాగర్‌కర్నూలు కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్లు సుదీశ్‌కుమార్, ప్రసన్న, పవన్, అగ్నిమాపక శాఖ నుంచి ఆర్ఎఫ్ హరినాథ్‌రెడ్డి, సింగరేణి రెస్క్యూ టీం చీఫ్ కలందర్ తదితరులు పాల్గొంటున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్

**నేడు నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాలలో పర్యటన**



**హైదరాబాద్/నిజామాబాద్, ఫిబ్రవరి 23:** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరఫున స్వయంగా ప్రచారం చేపట్టనున్నారు. సోమవారం ఒక్కరోజే ఏకంగా మూడు జిల్లాలు పర్యటించి ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుని అక్కడి ప్రచార సభలో పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని అక్కడి ప్రచార సభలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ మూడు జిల్లాల్లో సభలను ఆయా జిల్లాలకు చెందిన పట్టభద్రులు, కార్యకర్తలతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక సీఎం రేవంత్ సైతం దిగనుండటంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

## విమర్శలు కాదు.. ఎరువులు తెప్పించండి

**రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల సూచన**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై విమర్శలు చేయకుండా కేంద్రం నుంచి ఎరువులను తెప్పించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్రంలో రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని బీజేపీ పెద్దలు ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతిస్తే మంచిదన్నారు. ఇప్పటికే ఎరువుల సరఫరాకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కోరినట్టు తెలిపారు. ఆదివారం వ్యవసాయ అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా కొరత లేదని, రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ వారంలో మరో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. గత యాసంగికంటే ఈసారి 2.59 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసినట్టు వెల్లడించారు. కేంద్రం నుంచి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా.. ఇప్పటివరకు రాష్ట్రానికి 6.81 లక్షల మెట్రిక్ టన్నులే వచ్చిందన్నారు. ఎరువుల విషయంలో కేంద్రంతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నామని, ఎరువులు పంపాలంటూ కేంద్రానికి తాను లేఖలు కూడా రాస్తున్నట్టు చెప్పారు.

## రేపట్నుంచి హైదరాబాద్‌లో బయోఏషియా..

**సదస్సును ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హెచ్ఐసీసీ వేదికగా రెండ్రోజుల పాటు కార్యక్రమాలు**

**50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధుల హాజరు**

BioAsia 2025
CATALYST OF CHANGE

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** జీవ విజ్ఞాన రంగం(లైఫ్ సైన్సెస)లోని పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, విధాన రూపకర్తలను ఒక వేదికపైకి తీసుకొచ్చే బయో ఏషియా సదస్సుకు రంగం సిద్ధమైంది. 22వ బయో ఏషియా సదస్సు ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరగనుంది. 50 దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 25వ తేదీ, మంగళవారం సదస్సు ప్రారంభం కానుంది. 'క్యాటలిస్ట్ ఆఫ్ చేంజ్.. ఎక్స్‌పాండింగ్ గ్లోబల్ హెల్త్ కేర్ ఫ్రాంటియర్స్' అనే నేపథ్యంతో ఈసారి సదస్సును నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో కృత్రిమ మేధ(ఏఐ)తో వచ్చిన మార్పులు, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తును నిర్దేశించే ఆవిష్కరణలు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం తదితర అంశాలను ప్రభుత్వం సదస్సు అజెండాలో చేర్చింది. ఇక, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, క్వీన్స్‌ల్యాండ్ గవర్నర్ డాక్టర్ జీనెట్ యంగ్, జీ20 షెర్పా అమితాబ్ కాంత్, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్, డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ చైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ కృష్ణ ఎల్లా, లారస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా తదితర ప్రముఖులు సదస్సులో ప్రసంగిస్తారు. కాగా, హైదరాబాద్‌లో జరగబోయే బయోఏషియా సదస్సు చరిత్రలోనే ప్రభావవంతమైన సదస్సుగా నిలుస్తుంద ని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కొత్త స్టార్టప్ కంపెనీల నుంచి బయో ఏషియా సదస్సుకు అంచనాలకు మించిన స్పందన వచ్చిందని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. బయో ఏషియా సదస్సుకు 700స్టార్టప్ కంపెనీలు దరఖాస్తు చేసుకోగా 80సంస్థలు తమ ఆవిష్కరణలను పరిచయం చేస్తాయని బయోఏషియా సీఈవో, తెలంగాణ లైఫ్ సైన్సెస డైరెక్టర్ శక్తినాగప్పన్ తెలిపారు.


## బానిస మనస్తత్వంతో హిందువులపై దాడి

**హిందూ మత విశ్వాసాలపై అదేపనిగా విమర్శలు**

**విభజన, విచ్ఛిన్నమే వారి అజెండా**

**విదేశీ శక్తుల దన్నుతో భారత్‌ను బలహీనపరిచే యత్నం**

**కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాను విమర్శిస్తున్న ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. బానిస మనస్తత్వం ఉన్నవారు హిందూమత విశ్వాసాలపై అదే పనిగా దాడిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓ వర్గం నేతలు హిందూమతాన్ని అవహేళన చేస్తున్నారని, విదేశాల దన్నుతో దేశాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని మండిపడ్డారు. మహాకుంభమేళా నిర్వహణ ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఇది భావి తరాలకు ఐక్యతాచిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. 'హిందూ విశ్వాసాన్ని ద్వేషించేవారు శతాబ్దాలుగా అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. వీరికి మద్దతివ్వడం ద్వారా విదేశీ శక్తులు కూడా మన దేశాన్ని, మతాన్ని బలహీనపరచాలని చూస్తున్నాయి. సమాజాన్ని విభజించి ఐక్యతను బద్దలు కొట్టడమే వారి ఎజెండా' అని మోదీ విమర్శించారు. కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై మమత, అఖిలేశ్, ఖర్గే విమర్శలు చేసిన నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మహాకుంభమేళాను విజయవంతం చేయడంలో పారిశుద్ధ కార్మికులు, పోలీసుల కృషి ఎనలేనిదన్నారు. వేల మంది వైద్యులు, వలంటీర్లు అంకిత భావంతో, సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారని కొనియాడారు.

## ఖజానా ఖాళీ చేసిన ఆప్..

**మహిళలకు రూ.2,500 సాయంపై సీఎం**

న్యూఢిల్లీ: మహిళలకు ఆర్థిక సాయం పథకం ఏం చేశారంటూ "ఆమ్ ఆద్మీ పార్టీ" నిలదీయడంపై ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఘాటుగా స్పందించారు. గత ఆప్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను పూర్తిగా ఖాళీ చేసిందని ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆమె చెప్పారు. అయినప్పటికీ ఈ పథకాన్ని తాము అమలు చేస్తామని తెలిపారు. 'మహిళా సమృద్ధి యోజన' కింద పేదకుటుంబాలకు చెందిన మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయాన్ని అందిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ వాగ్దానం చేసింది. గర్భిణీలకు రూ.21,000 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.

**ఆర్థిక పరిస్థితిపై..**

ఢిల్లీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై రేఖా గుప్తా మాట్లాడుతూ..."గత ప్రభుత్వం తప్పుకున్న తర్వాత ఆర్థిక పరిస్థితిపై అధికారులతో మేము సమీక్షించాం. ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. మహిళా సమృద్ధి యోజన అనేది నిరంతరంగా సాగే ప్రక్రియ. మా సోదరీమణుల కోసం ఉద్దేశించినది. సమగ్రమైన ప్రణాళికతో తప్పనిసరిగా తీసుకువస్తాం" అని అన్నారు. దీనికిముందు, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం పథకంపై చర్చించేందుకు 'ఆప్' లెజిస్లేటివ్ డెలిగేషన్‌తో ఆదివారంనాడు సమావేశం ఏర్పాటు చేయాలని ఆ పార్టీ నేత అతిషి సీఎంకు లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో మహిళలకు రూ.2,500 ఇస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 20న జరిగిన తొలి క్యాబినెట్ సమావేశంలో ఈ పథకాన్ని ఆమోదించకపోవడంతో మోదీ గ్యారెంటీని నమ్మి మోసపోయామని ఢిల్లీ ప్రజలు అనుకుంటున్నారని సీఎంకు రాసిన లేఖలో అతిషి పేర్కొన్నారు.

## అవినీతి కేసుల్లో ప్రాథమిక విచారణ తప్పని సరికాదు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** అవినీతి నిరోధక చట్టం కింద సంబంధిత కేసులో ప్రాథమిక విచారణ తప్పనిసరి కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిందితులుగా ఉన్నవారు ప్రతికేసులోనూ ప్రాథమిక విచారణ కోరే హక్కు లేదని పేర్కొంది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన కేసులు సహా మరికొన్ని కేసుల్లో ప్రాథమిక విచారణ అవసరమే అయినప్పటికీ క్రిమినల్ కేసులు నమోదైనప్పుడు ఇలాంటి విచారణ తప్పనిసరికాదని తెలిపింది. అదేవిధంగా సంబంధిత కేసుల్లో అందిన సమాచారాన్ని నిర్ధారించుకునేందుకు కూడా ప్రాథమిక విచారణ అవసరం లేదని, అయితే.. సదరు సమాచారం గుర్తించదగిన నేరం అవునో కాదో నిర్ధారించుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుందని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం కర్ణాటక లోకాయుక్త నమోదు చేసిన కేసు విచారణ సందర్భంగా ఈ నెల 17న ఇచ్చిన తీర్పులో వెల్లడించింది.

కర్ణాటక హైకోర్టు వ్యవహరించిన తీరుపై ధర్మాసనం ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటక లోకాయుక్త పోలీసు స్టేషన్‌లో ఓ ప్రభుత్వ ఉద్యోగిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని పేర్కొంటూ ఎస్పీ ఆదేశాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే.. ప్రాథమిక విచారణ జరపకుండానే ఎఫ్ఐఆర్‌ను కట్టారంటూ కర్ణాటక హైకోర్టు గత ఏడాది మార్చిలో ఈ కేసును కొట్టి వేసింది. హైకోర్టు చర్యను సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కట్టే ముందు ప్రాథమిక విచారణ తప్పనిసరా? కాదా? అనే విషయాన్ని సుప్రీంకోర్టు పరిశీలించింది. నిందితుడిపై ఎఫ్ఐఆర్‌ను కొనసాగిస్తూ తీర్పు వెలువరించింది.

# జాతర అభివృద్ధికి కృషి చేస్తాను..

- హామీ ప్రకారం ప్రహరీ 5లక్షలు సహకారం చేశాను

- స్థలం చూడండి కమ్యూనిటీ హాల్ కూడా పూర్తి చేస్తాను - పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**తొలి సమయం, డెస్క్ ఫిబ్రవరి 23:** బాలకుమారుడి గద్దెల ప్రహరీ, ఇతర సౌకర్యాల కోసం చెప్పిన మాట ప్రకారం 5లక్షలు ఇచ్చాం మని మంత్రి సీతక్క అన్నారు గంగారం మండలం మడగూడెం గ్రామం లో చుంచు వారి ఇలవేల్పు బాలకుమారుని జాతర కు ముఖ్యఅతిధి గా విచ్చేసిన పంచాయతీ రాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిధిగా వచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత చానా ఏళ్లుగా ఈ జాతర నడుస్తుంది అన్నారు. జాతర ఏటికేటా అభివృద్ధి జరుగుతుంది అన్నారు కమ్యూనిటీ హాల్ కోసం స్థలసేకరణ చెయ్యండి కట్టించే ఏర్పాటు చేస్తాను అన్నారు నా వంతు సౌకర్యం ఉంటుంది అన్నారు. కోయ పుణ్యం ధర్మప్రచారక్ చుంచు రామకృష్ణ సారద్యం వహించిన ఈ కార్యమానికి దళపతి సుంచు శ్రీనివాస్ సీమ కుమారులు చుంచు రాజశేఖర్ పెద్ద వడ్డె పెండె కట్ల సాయికుమార్ పడిగే వడ్డెలు యాప వెంకటయ్య యాప శ్రీరాములు యాప కృష్ణ యాప భూమయ్య జలుగడు పడి గే యాప సూర్య ప్రకాష్ సుంచు సారయ్య, సారంగధర్ దేవర బాలలు శివ సత్తులు కృష్ణ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి యాపవంశస్తులు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాడికి కారణం అయిన అటవీ శాఖ అధికారుల పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

- చర్ల రేంజ్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం..? - మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం..

- ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ.. - చర్ల రేంజర్ని సస్పెండ్ చేయాలి..






**వెంకటాపురం తొలి సమయం**
అటవీ శాఖా అధికారులు ఆదివాసీల పైన వరస దాడులకు పాల్పడుతూ ఉన్నారని ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి,ఉయిక శంకర్, పూనెం సాయి ఆరోపించారు. ఆదివారం అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాల పాలైన ఏకన్న గూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్య ను పరామర్శించారు. సమ్మయ్య ను, కుటుంబ సభ్యులను పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. అడవికి వెళ్లిన ఆదివాసీ పైన అటవీ శాఖా అధికారులు మూడు పక్క ఎముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు. ఒకవేళ సమ్మయ్య తప్పు చేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని, కొట్టడానికి అధికారులకు అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారు అని నిలదీశారు. తనని వదిలేయమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూపకుండా దాడి చేయడం అమానవీయ చర్య అన్నారు. బాధితుడి లుంగీ విప్పి తన మెడకు, మొఖానికి ముసుకు వేసి, చేతులు వెనక్కి కట్టేసి విచక్షణ రహితంగా దాడి చేసినట్టు బాధితుడు సమ్మయ్య చెప్పినట్టు తెలియజేసారు. ఆదివాసీలు శతా బ్దాలు గా అడవిని కాపాడితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసినట్టు అడవిని అమ్ముకుంటున్నారు అని విమర్శించారు. ఈ అమానవీయ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ ని, ఎస్సి ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు నర్సింహా మూర్తి, శంకర్, సాయి తెలిపారు. సమ్మయ్య కుటుంబం రోడ్డు న పడిందని, నష్ట పరిహారం గా 10 లక్షలు ఇవ్వాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు... కోరం సమ్మయ్య కు న్యాయం జరగక పోతే చర్ల రేంజ్ ఆఫీస్ ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్, వాసం నారాయణ తదితరులు పాల్గొన్నారు..

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 24:



నెక్కొండ మండలం పనికిర శివారు లోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించు కున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆయనతోపాటు ,టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , పెండెం రామనంద్ , ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కిఅశోక్, మాజీ జడ్పీటీసీ బక్కికవిత అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి ఏజిపి బండి శివకుమార్ గుడి పూజారి చెవ్వ బిక్షపతి యాదవ సంఘం పెద్దమనిషి బట్టు కొమురయ్య చంద్రుగొండ కాంగ్రెస్ నాయకులు తమిశెట్టి సాంబయ్య, వడ్డె సురేష్ ,మామిళ్ళ మల్లారెడ్డి, బక్కి కుమారస్వామి, శేఖర్ బత్తిని శ్రీధర్, నల్లపురాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## గోగుల కుటుంబాన్ని ఓదార్చిన కేంద్రమంత్రి బండి సంజయ్

**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 23:**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన గోగులరాణి రుద్రమ రెడ్డి మరియు రాణా ప్రతాప్ రెడ్డి ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్రా అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గోగుల జయశ్రీ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు నర్సంపేటలోని వారి స్వగృహం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వారి వెంట వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా , ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజలింగమూర్తి హత్యకేసు చిక్కుముడి వీడింది



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫిబ్రవరి 23:** జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో చిక్కుముడి వీడింది. కేసు మిస్టరీని పోలీసులు చేదించినిందితులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భూ వివాదాలే రాజలింగమూర్తి హత్యకు కారణంగా నిర్ధారించామన్నారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు.

**హత్య కేసులో ఏడుగురు అరెస్ట్..**
మీడియా సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి.. నిందితుల పేర్లు వెల్లడించారు. ఏ1 రేణికుంట్ల సంజీవ్ (36), ఏ2 పింగిలి సీమంత్ (22), ఏ3 మోరె కుమార్ (35), ఏ4 కొత్తూరి కుమార్ (38), ఏ5 రేణికుంట్ల కొమురయ్య (60), ఏ6 దాసరపు కృష్ణ (45), ఏ7 రేణికుంట్ల సాంబయ్య (56).

**పరారీలో ఉన్న నిందితులు...**
ఏ8 కొత్త హరిబాబు - మాజీ వైస్ చైర్మన్ (బీఆర్ఎస్), ఏ9 పుల్ల నరేష్ తదితరులు.. వారి కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు , 5 బైక్‌లు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నలుగురు కలిసి హత్య చేయగా.. ఇద్దరు రెక్కీలో పాల్గొన్నారని.. మిగతా వారు వాళ్ళతో అటాచ్‌లో ఉన్నారన్నారు.

## ఖేలో ఇండియాలో శ్రీ పాణిని విద్యార్థిని ప్రతిభ

**మహబూబాబాద్:**
ఖేలో ఇండియా టైచికాన్ స్లో మూమెంట్ లో ప్రతిభ చాటి సిల్వర్ మెడల్ సాధించిన శ్రీరామోజు ఉదయశ్రీ కి అభినందనలు. స్థానిక మహబూబా బాద్ లోని శ్రీ పాణిని పాఠశాల కు చెందిన శ్రీరామోజు ఉదయశ్రీ అదిలాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా టైచికాన్ స్లో మూమెంట్ లో ప్రతిభ చాటి సిల్వర్ మెడల్ ని సాధించింది. ఈరోజు పాఠశాలలో ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఆమె క్రీడల్లో ఇంకా మునుముందు ఎన్నో శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో టైక్వాండో అభివృద్ధికి కృషి చేస్తాం




**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 23 :**
కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రాద్రి కొత్తగూడెం టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ప్రమోషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మక్బూల్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ ఎండి సమియుద్దీన్, ఎండి అబ్దుల్ సలీం, గణిపాక మల్లేష్, సీనియర్ కోచస్ కన్నయ్య, లక్కినేపల్లి రమేష్ కుమార్, ఎస్.కె యాకూబ్ పాషా, ఎండి మీరావాలి పాషా, ఆర్గనైజర్ సెక్రెటరీ టి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్ట్ ప్రమోషన్ పొందిన పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ భద్రాద్రి కొత్తగూడెం నందు టైక్వాండో ఒలంపిక్ ఐన ఈ క్రీడ మరింత ముందుకు పోయేలా తామంతా ఎప్పుడూ ముందుంటామని భద్రాద్రి కొత్తగూడెంలో టైక్వాండో అభివృద్ధికి ఎప్పుడు కృషి చేస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వచ్చే సర్టిఫికెట్స్ వారికి ఉపయోగపడాలి అంటే గుర్తింపు పొందిన అసోసియేషన్లు నిర్వహించే క్రీడలలో మాత్రమే పాల్గొనాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆడవారికి సెల్ఫ్ డిఫెన్స్ చాలా ఉపయోగకరమని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు మడత వెంకట్ గౌడ్ పరామర్శ

**మెరుగు మల్లమ్మ,దేరంగుల సాయి లకు ఘన నివాళులు**



**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి 23**
ఇల్లందు పట్టణం, మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబ సభ్యులను ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన మెరుగు మల్లమ్మ, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దేరంగుల సాయి దశదిన కార్యక్రమానికి మడత వెంకట్ గౌడ్ హాజరయ్యారు. వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి గాని వాళ్ళు అర్పించారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని మడత వెంకట గౌడ్ భరోసా కల్పించారు.

## జ్యోతిష్యం పేరుతో చోరీ

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 23**



పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో జ్యోతిష్యం పేరుతో బురిడీ బాబాలు.జ్యోతిష్యం పేరుతో మీ ఇంట్లో సమస్యలు ఉన్నాయి మీకు పూజలు చేసి నయం చేస్తామని, మహిళకు బొట్టు పెడుతూ మత్తుమందు చల్లారు. మహిళా ఒంటిపై ఉన్న అర తులం బంగారం చోరీ చేసి పరార్.ఫోటో ఆధారంగా బాధిత మహిళ శనివారం స్థానిక పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క



**తొలిసమయం ములుగు, కొత్తగూడ ఫిబ్రవరి. 23**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని నర్సాపూర్ గ్రామానికి వచ్చిన సొల్లేటి అలమ్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శంకరయ్య మరియు మాజీ సర్పంచ్ రాజబాబు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో

# పాల్గొన్న కోరం కనకయ్య, మేకల మల్లి బాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.ఫిబ్రవరి 23**
కామేపల్లి మండల కేంద్రం లోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో గల కమాన్ కుంట వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, చిన్నతనం నుండి ధర్మంతో ప్రవర్తించడం, మూఢవిశ్వాసాలను, హింసను వ్యతిరేకించడం, తప్పు చేస్తే ఎలాంటి వారినైనా ఎదిరించాలని నిరూపించి తన దైవభక్తితో సాక్షాత్తు దేవతను ప్రసన్నం చేసుకోవడం, చాలా గొప్ప విషయమని, బాల్యంలో ఎన్ని అవమానాలు కష్టాలు ఎదురైనప్పటికీ, తన జాతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహా వ్యక్తి అని, అందుకే మనమంతా ఈరోజు సంతు సేవాలాల్ మహారాజ్ ను దాదాపు మూడు శతాబ్దాలు అయినప్పటికీ ఈనాటి వరకు కూడా ఒక దైవంగా భావించి వేడుకలు జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తపరిచారు. సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలాన్ని దానం ఇచ్చిన దాత వీరబోయిన మదార్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, గుజ్జర్లపూడి రాంబాబు, బానోత్ సుజాత, అజ్మీర సుశీల భాయ్ కార్యక్రమ నిర్వాహకులు ఆంగోత్ రమేష్ సాధు, జరపల రామారావు అజ్మీర రాందాస్ భూక్య శ్రీను అజ్మీర హరి బాదావత్ శ్రీను అజ్మీర రాజు భూక్యా సుమన్, అజ్మీర్ అర్జున్ అజ్మీర్ బన్సీ, అజ్మీర లక్ష్మణ్ రమేష్ అజ్మీర బద్రు, పూజారులు గుగులోతు బిచ్చ మరియు లంబాడ గిరిజన సంఘం నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులకు విఘాతం: నరసింహ




**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి 23:**
కేంద్రం నాలుగు లేబర్ కోడుల అమలుతో కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. వనపర్తి ఏఐటీయూసీ జిల్లా ఆఫీసులో కే శ్రీరామ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడలుగా విభజించి ఏప్రిల్ ఒకటి నుంచి అమలుకు పూనుకుందన్నారు. పారిశ్రామికవేత్తలకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కోడులను తెచ్చిందన్నారు. కోడ్లను అమలు చేస్తే కార్మికులుసమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. ప్రస్తుతం కార్మికులు రోజుకి ఎనిమిది గంటలు పని చేస్తున్నారని 12 గంటలు పనిచేయవలసి వస్తుందన్నారు. వందమంది సభ్యులు ఉంటేనే సంఘం ఏర్పాటు చేసుకోవలసి వస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి రంగంలోమంది కార్మికులు లభించరన్నారు.లేబర్ కోడ్లఅమలును దేశంలోని కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయన్నారు. బిజెపి కి అనుబంధ కార్మిక సంఘమైన బిఎంఎస్ కూడా రెండు కోడ్ల అమలను వ్యతిరేకిస్తోందన్నారు. కార్మికులు ఏఐటీయూసీ కింద సంఘటితమై పోరాడాలన్నారు. మార్చి 29, 30 తేదీల్లో ఏఐటీయూసీ క్లాసులను వనపర్తి లో నిర్వహించాలన్నారు భవనిర్మాణ కార్మిక సంఘం హమాలీ సంఘం జిల్లా మహాసభలను వనపర్తి లో జరపాలన్నారు. ఏఐటీయూసీకి జిల్లాలో చైతన్యవంతమైన బలమైన నాయకత్వం ఉందన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను సమీకరించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఉన్న సంఘాలలో అధికంగా కార్మికులను చేర్చి బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల పరిస్థితిని సమీక్షించారు. ఏఐటియుసి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కే మోష ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, , ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, సహాయ కార్యదర్శులు శ్యాంసుందర్, లక్ష్మమ్మ, గౌరవ అధ్యక్షులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క కు ఆహ్వానం పత్రిక అందజేసిన బిట్ల శ్రీనివాస్

**జాతరకు రావాలని మంత్రి సీతక్క కు ఆహ్వానం**

**జాతరలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి సీతక్క ఆదేశం**

**అడగగానే ఆలయ అభివృద్ధి కి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన బిట్ల శ్రీనివాస్**

**తొలిసమయం మహబూబాబాద్ ఫిబ్రవరి. 23**
శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయం మహాశివరాత్రి ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు జరుగు ఆలయ జాతర వేడుకలకు రావాలని మంత్రి సీతక్కని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ ఆదివారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి డాక్టర్ సీతక్క తప్పకుండా మహాశివరాత్రి వేడుకలో



పాల్గొంటానాని బిట్ల శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతరలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు అవసరమైన వసతులను కల్పించాలని సూచించారు.అనంతరం ఇటీవల ఆలయ అభివృద్ధి మరియు నూతన రేకుల షెడ్డు నిర్మాణ పనుల కొరకు 20 లక్షల రూపాయలు అడగగానే ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపి ఆలయ అభివృద్ధి కి సంబంధించిన పనులు మరమ్మత్తులు పూర్తి చేసి వాటి వివరాలు మంత్రికి బిట్ల శ్రీనివాస్ తెలియజేశారు.

# పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**యూత్ కాంగ్రెస్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క**

**త్వరలో కంతనపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తా**

**తొలిసమయం ములుగు,కొత్తగూడ ఫిబ్రవరి. 23**



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని కంతనపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ వయసు 29 ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ చనిపోవడం జరిగింది అతని కుటుంబాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అధైర్యపడొద్దని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ త్వరలోనే కంతనపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఆపదలో సాపదలో ఎప్పుడు కూడా అండగా ఉండేది పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అని రోడ్లు ఇండ్లు ఇచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల కోసం కొట్లడిన వ్యక్తి కుమరాన్న

**కుమారన్న మరణం మాకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**

**మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**తొలిసమయం ములుగు,కొత్తగూడ ఫిబ్రవరి. 23**



నల్లెల కుమారస్వామి రెండవ వర్ధంతి సందర్భంగా చిత్ర పటం వద్ద నివాళు లర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

కుమారన్న మరణం మాకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రములో క్రీశే కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్లేల కుమారస్వామి గారి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమారాన్న మరణం ములుగు జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని సుదీర్ఘ కాలం ములుగు ప్రజలకు సర్పంచ్ గా ఎంపిపి గా జిల్లా అధ్యక్షులు గా సేవ చేశాడని అన్న అని అంటే నేను ఉన్నానని పేదల కోసం కొట్లడిన వ్యక్తి కుమరాన్న తెలంగాణ ఉద్యములో ములుగు జిల్లా సాధనలో ఆయన పాత్ర చాలా కీలకం అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల రామయ్య పార్థివ దేహానికి నివాళులు

**దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 23**
దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండ్ల రామయ్య గారు మృతి చెందారు. విషయం తెలుసుకున్న దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ తోరూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ అక్కడికి చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోమటి మురళి, దుండి వెంకటేశ్వర్లు, గ్రామపార్టీ అధ్యక్షుడు బుచ్చయ్య, మాజీ సర్పంచ్ నరేష్, గడ్డం ప్రేమ్, రూప్ల తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన

## డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్




**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 23**
దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో శివాని మరియు రాము గౌడ్ వివాహ వేడుక మరియు దంతాలపల్లి మండలంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జ్వాలా రెడ్డి రవీందర్ రెడ్డి వివాహ వేడుక జరిగినది ఈ వేడుకలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ డాక్టర్ ప్రమీల దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్. పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము.జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొత్త కొమురెల్లి. ఆవుల సురేష్. మండల యూత్ అధ్యక్షులు సురేష్ గౌడ్. మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. జానీ పాషా. నవీన్ రెడ్డి. బాలాజీ. మహిళా నాయకురాలు గిర్వాణీ. ఒలాద్రి వెంకట్ రెడ్డి. బొడ్డుపల్లి వెంకన్న. లింగమూర్తి. సంపత్. శ్రీను. నాగార్జున్. సందీప్. యువరాజ్. సందీప్.తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంట పొలాలను

## చూసి చలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 23**



సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రెండు,మూడు రోజులలో వాటర్ విడుదల చేయాలని కోరారు. మోసపూరిత హామీలు ఇచ్చి రైతులను మోసం చేస్తుంది. దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామం నుండి వెళ్లే 4 కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక ఎండి పోతుందని అటువైపు వెళుతున–రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గం ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పడేవాని , కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు. ఇ కెనాల్ ధ్వారా దాదాపు పాలకుర్తి నియోజక వర్గంలోసుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుంద న్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన

## రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి

**తొలిసమయం కొత్తగూడెం ఫిబ్రవరి 23 :**



భారత అథ్లెటిక్స్ సంఘం ఈసీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.సారంగపాణి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కె. సారంగపాణి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి చాలా మంది క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించడం జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లాలో సింథటిక్ ట్రాక్ తో కూడిన డిస్ట్రిక్ట్ గ్రౌండ్ ఏర్పాటుకై ఎమ్మెల్యేతో చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లాలోని క్రీడాకారులకు ఎల్లప్పుడు తోడుండి తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డి మల్లికార్జున్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ. బాబ్జి, సెక్రటరీ అమిత్ కుమార్, అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎం నరేష్, కోచ్ లు నాగరాజు, వేణు, హనుమంతు, క్రీడాకారులు పాల్గొన్నారు.

